# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 14 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 8




## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన తాటిపాముల లింగయ్య కుమారుని వివాహానికి ఎమ్మెల్యే వీరేశం హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల వెంకట రాజిరెడ్డి, మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్‌రెడ్డి, తాటిపాముల శేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## అబ్బాస్‌బీ కుటుంబాన్ని పరామర్శించిన సిపిఐ నాయకులు

**ప్రజాపక్షం/ఆత్మకూర్(ఎం) :** ఆత్మకూర్ మండలం రాఘవాపురం గ్రామంలో స్వాతంత్ర సమర యోధులు తెలంగాణా రైతాంగ పోరాట యోధులు లాల్ మహ్మద్ భార్య అబ్బాస్ బీ ఈ నెల 9న మరణించగా గురువారం వారి కుమారులు ఎండీ ఉస్మాన్, తాహేర్ పాషా వారిమనవడు ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ నయీమ్‌ను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాలా దామోదర్ రెడ్డి, బోలగాని సత్యనారాయణ, చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మి నర్సయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పల ముత్యాలు, ఎండీ ఇమ్రాన్‌లు పరామర్శించారు. ఆత్మకూర్, వలిగొండ మండలాల కార్యదర్శులు మారుపాక వెంకటేష్, పోలేపాక యాదయ్య వారి వెంట ఉన్నారు.



## ఫుడ్ కోర్ట్ ప్రారంభించిన ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** మండల కేంద్రంలోని నల్గొండ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌విఆర్ ఫుడ్ కోర్ట్‌ను దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ గురువారం ప్రారంభించారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వంటకాలను సరసమైన ధరలకు అందించాలని ఆయన అన్నారు. అనంతరం ఎంఎల్‌ఏను షాపు యజమాని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్‌ఖాన్, మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, కాంగ్రెస్ అధ్యక్షులు ఊట్కురి వేమన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి సలహాదారుడు పసునూరి యుగేందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, రాకేష్‌నాయక్, మాజీ ఎంపిటిసి జగన్, పట్టణ అధ్యక్షుడు కైసర్‌ఖాన్, పోలగోని వెంకన్నగౌడ్, శివ, కృష్ణ, శంకర్ తదతరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వ భూములను ఎవరైనా ఆక్రమిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ హరిబాబు అన్నారు. గురువారం పట్టణం శివారులోని సర్వే నెం.626లో గల 6.10ఎకరాల భూముల్లో సర్వే నిర్వహించి స్వాదీనం చేసుకోని ఫెన్సింగ్ ఏర్పాటు చేశామన్నారు. 2015లో రూరల్ పోలీస్‌స్టేషన్‌కు 1.15ఎకరాల స్థలాన్ని ఫెన్సింగ్ వేసి పోలీసు వారికి అప్పగించామన్నారు. కొన్ని అక్రమ కట్టడాలను సైతం తొలగించామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు రామ కృష్ణ, సత్యనారాయణ, సర్వేయర్లు పాల్గొన్నారు.



## మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకోం

ఎకరా ఎకరాకు డబ్బులు వేస్తున్నారు రైతులు ఏమైనా బిచ్చగాళ్లా?

కాంగ్రెస్ 14 నెలల పాలనలో అన్ని రంగాల్లో విధ్వంసం సృష్టించారు

మహిళకు ఇస్తా అన్న పథకాలను పక్కన పెట్టి ఒక ఉచిత బస్సు ఇచ్చారు

బస్సులను తగ్గించి మహిళపట్ల అవమానకరంగా ప్రవర్తిస్తున్నారు : కవిత

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్:** రైతు భరోసా డబ్బులు ఎకరా ఎకరాకకు వేస్తున్నారు రైతులు ఏమైనా బిచ్చగాళ్ల అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. గురువారం భువనగిరి శివారులో ఉన్న హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ 14 నెలల పాలనలో అన్ని రంగాల్లో విధ్వంసం సృష్టించారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నీళ్ల కోసం ఇబ్బంది పడ్డాం అని, తెలంగాణ వచ్చిన తర్వాత కాళేశ్వరం కట్టి చెరువులను నింపి రైతులకు నీళ్లు ఇచ్చామన్నారు. మాకంటే మెరుగు చేస్తామని అధికారంలోకి వచ్చి ఉన్న పనులను తరువాయి 2లో

## పేదల భూములు ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్



**ప్రజాపక్షం/సూర్యాపేట:** మద్దిరాల మండలం పోలుమల్ల గ్రామంలోని 469 సర్వే నెంబర్‌లోని పేదల భూములనను ఆక్రమించుకోవాలని ప్రయత్నిస్తున్న వారిపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి అన్నెపర్తి జ్ఞానసుందర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్‌డిఓ కార్యాలయంలో ఆర్‌డిఓ వేణుమాధవ్‌రావుకు ఈ విషయంపై ఫిర్యాదు చేశారు. దీంతో స్పందించిన ఆర్‌డిఓ మద్దిరాల తహసీల్దార్‌ను పిలిచి విచారణ చేసి రిపోర్టును అందజేయాలని సూచించారు. అనంతరం అన్నెపర్తి జ్ఞానసుందర్ మీడియాతో మాట్లాడుతూ మద్దిరాల మండలం పొలుమల్ల గ్రామంలోని 469 సర్వే నెంబర్‌లో పాల్వాయి పరిపూర్ణ, ఇమ్మడి భాగ్యమ్మల పూర్వీకులకు గత 50 సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఒక్కొక్కరికి 37 గుంటల చొప్పున భూమిని కేటాయించింది. నాటి నుండి వారి స్వాధీనంలోని ఆ భూమిని వారు సాగు చేసుకుంటున్నారు. 2010 సంవత్సరంలో ఈ భూమికి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వానికి తరువాయి 2లో

## అప్పల బాధతో వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** అప్పుల బాధతో గిరిజన రైతు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన మం డలంలోని ఎర్రకాల్వతండా గ్రామంలో చోటు చేసుకుంది. రూరల్ ఎస్ఐ లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన నానావత్ హర్యా (50) తన పొలం వద్ద వేపచెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతు డు హర్యా తమకు ఉన్న 1.10 ఎకరాల భూమి ని సాగు చేసుకుంటూ జీవిస్తుండగా కొన్ని అప్పులు కాగా తన కూతురుకు ఫోన్ చేసి ఆమెను చూడాలని ఉందని చెప్పి ఇంటికి రమ్మని చెప్పగా ఉదయం 9.30గంటల తరువాత వేప చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్తానిక ఏరియా ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించామన్నారు.

## రంగరాజన్‌కు పరామర్శ



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** ఇటీవల దాడికి గురైన చిలుకూరి శ్రీ బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌ని మండలంలోని చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, సతీమణి అరుణతో కలిసి గురువారం ఆయనను పరమాశించారు. ఈ సందర్భంగా శర్మ రంగరాజన్‌కు మనోధైర్యం ఇచ్చారు. అర్చకునిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఇది హిందూ ధర్మంపై జరిగిన దాడి చేసిన నిందితులనికఠినంగా శిక్షించాలని ఇలాంటి ఘటన పునరుత్వం కాకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సోమేశ్వరశివజ్ఞానపీఠం ధర్మాధికారి జయారపు రామకృష్ణ, కోశాధికారి నందనం హరికృష్ణ, నడింపల్లి లింగస్వామి, మర్రి హరీష్ రెడ్డి లు ఉన్నారు.

## అదనపు కట్నం కోసం వేధింపులు

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండలంలోని షాపల్లి గ్రామానికి చెందిన భాషాపాక సైదులు తన భార్య భాషపాక వరమ్మను అధికంగా కట్నం కావాలని వేధిస్తూ బుధవారం గొడ్డలితో ఆమె తలపై, చేతిపై దాడికి పాల్పడగా ఆమె బలమైన గాయాల పాలైనది. ఈ మేరకు బాధితురాలి తల్లి బాకరం రేణుక దాడికి పాల్పడిన అల్లుడు సైదులుపై ఫిర్యాదు చేయగా నార్కట్‌పల్లి ఎస్ఐ క్రాంతి కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.






## కామ్రేడ్ ధర్మభిక్షం జయంతిని జయప్రదం చేయాలి

### సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, గీతపనివారల సంఘం వ్యవస్థాపకులు, మాజీ ఎంపి కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 103వ జయంతిని జయప్రదం చేయాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ ధర్మభిక్షం భవన్‌లో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట ఉద్యమానికి నాయకత్వం వహించి భూమి, భూక్తి, పేద ప్రజల విముక్తి అనే నినాదంతో తన జీవితాంతం పేద ప్రజల కోసం పోరాడారని గుర్తు చేశారు. తమ బాల్యంలో సూర్యాపేటలో హాస్టల్ నిర్మించి ఎంతో మంది విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పించారని, స్కాలర్‌షిప్ ఇచ్చి చదవించారన్నారు. ఈనెల 15న జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో జరిగే జయంతి వేడుకలకు నాయకులు, కార్యకర్తలు ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు అనంతుల మల్లేశ్వరి, సీనియర్ నాయకులు బొమ్మగాని శ్రీనివాస్, నిమ్మల ప్రభాకర్, దేశగాని హేమలత, అయితగాని కామేష్ పాల్గొన్నారు.

## శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతిని విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఈనెల 15న హైద్రాబాద్‌లోని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ భవన్‌లో జరిగే శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతికి లంబాడీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ భూక్యా రాజు నాయక్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ట్రైకార్ చైర్మన్, ఎల్‌హెచ్‌ఎస్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు తేజావత్ బెల్లయ్య నాయక్ అధ్యక్షతన జరిగే జయంతి ఉత్సవాల్లో సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపిలు పాల్గొటారని తెలిపారు. లంబాడీ ఉద్యోగులు, నాయకులు అధిక సంఖ్యలో తరలి రావాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు మంగ్తా నాయక్, వెంకటేష్ నాయక్, అశోక్ నాయక్, సురేష్, ఐయాన్, మధు, నరేష్, రిషి, హార్థిక్ పాల్గొన్నారు.

## మార్చి 3న నూతన జీవధ్వజ స్తంభ ప్రతిష్ట



**ప్రజాపక్షం/సూర్యాపేట:** శ్రీ సంతోషిమాత దేవాలయంలో మార్చి 3న నూతన జీవధ్వజ స్తంబ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించనున్నట్లు శ్రీ సంతోషిమాత దేవాలయ అధ్యక్ష, కార్యదర్శులు నూకా వెంకటేశం గుప్తా, బ్రహ్మాండ్లపల్లి మురళిధర్‌లు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఆలయంలోని ఆధ్యాత్మిక గ్రంథాలయ ప్రాగణంలో కమిటీ సభ్యులు జీవధ్వజ స్తంబ ప్రతిష్ట కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1995లో దేవాలయ ప్రతిష్ట సందర్భంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంబం కొన్ని కారణాలతో భిన్నం అయినందున నూతనంగా భక్తుల సహాయ సహకారాలతో జీవ ధ్వజ స్తంబం ప్రతిష్టిస్తున్నట్లు తెలిపారు. శ్రీ పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థానం పీఠాధిపతి శ్రీ అభినవోద్దండ విద్యాభారతీ స్వామి కరములచే ప్రతిష్ట కార్యక్రమ నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు రాంమూర్తి, మల్లికార్జున్, ప్రకాష్ రావు, బెలిదే అశోక్, రామయ్య, మనోహర్ గుప్త, రాజు, దేవిదత్తు, బ్రహ్మయ్య, సోమయ్య, లింగారెడ్డి, సోమయ్య పాల్గొన్నారు.

## మా కార్యకర్తల జోలికి వస్తే ఊరుకోం : కవిత

(మొదటి పేజీ తరువాయి)

చేయకుండా ఆపేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అరవై ఐదు మంది హాస్టల్ పిల్లలు చనిపోయారన్నారు. మహిళకు ఇస్తా అని పథకాలను పక్కన పెట్టి ఒక ఉచిత బస్సు ఇచ్చారన్నారు. బస్సులను తగ్గించి మహిళపట్ల అవమానకరంగా ప్రవర్తిస్తున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల్లో ముగ్గురు పిల్లల నిబంధనను ఎత్తేయాలని సూచించారు. బీసీ రిజర్వేషన్లు పూర్తి చేసిన తర్వాత ఎన్నికలకు వెళ్ళాలన్నారు. రాజకీయా పదవులలో బీసీలకు 42 శాతం పదవులు ఇచ్చిన ఉద్యోగ నియమాకలో బీసీ జనాభా ప్రకారం 56 శాతం ఉద్యోగలు ఇవ్వాల్సిందే అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతుంటే మా కార్యకర్తల పైన కేసులు పెడుతున్నారన్నారు. మా కార్యకర్తల జోలికి వస్తే ఉరుకోమన్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తీసుకుంటా కమీషన్ల పైన ప్రజలందరూ మాట్లాడుతున్నరాన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఇద్దరు మంత్రులు ఉన్న కూడా కరెంటు కోతలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆరోపించారు. ప్రజలందరికీ క్వాలిటీ కరెంటు ఇవ్వాల్సిందే అన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యమ మల్లేష్, జిల్లా నాయకులు రాకల శ్రీనివాస్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్, నాయకులు సంతోష్, వెంకటేష్, సుభాష్ వెంకటేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల భూములు ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

దరఖాస్తు చేసుకొగా 2011లో ప్రభుత్వ సర్వేయర్‌తో సర్వే చేయించి హద్దులను గుర్తించారు. కానీ వారికి పట్టాలు ఇవ్వలేదు. దీంతో గ్రామానికి చెందిన కొందరు ఓసి, బిసి నాయకులు ఆ భూమిని ఆక్రమించుకోవాలనే ఉద్దేశ్యంతో ఇటీవల తమ భూమి చుట్టు ఉన్న కడ్డీలు, పెన్సింగ్‌ను తొలగించారు. ఈ విషయమై రెవెన్యూ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేయగా పట్టించుకోవడం లేదు. దీంతో ఈ విషయాన్ని సూర్యాపేట ఆర్‌డిఓ వేణుమాధవ్‌రావు దృష్టికి తీసుకెళ్లగా సంబంధిత అధికారులు వెంటనే విచారణ చేసి నివేదిక ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన ఆర్‌డిఓకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట పాల్వాయి పరషరాములు మాదిగ, కనకం ఎల్లయ్య, బాధితులు ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేయాలి : మాజీ ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** నూతనంగా నియమించబడ్డ బిజెపి పార్టీ మండల అధ్యక్షులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం హుజూర్‌నగర్‌లోని ఆయన నివాసంలో పలువురు బిజెపి మండల అధ్యక్షులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపిలో అకుంఠిత శ్రమ చేసిన సామాన్య కార్యకర్తలు ఉన్నత స్థానానికి ఎదుగుతారని ఆశించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలల్లో, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిజెపి మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు భయాన్ని వీడి పరీక్షలకు సన్నద్ధం కావాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** విద్యార్థులు భయాన్ని వీడి పరీక్షలకు సన్నద్ధమైనప్పుడు ఉత్తమ ఫలితాలు సాధిస్తారని ప్రముఖ కవి, గాయకుడు, భవిష్య విద్యాసంస్థల డీన్ కొంపెల్లి దశరథ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎస్‌ఎల్‌ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు వెళ్లే సమయంలో మనశాంతిగా ఉండాలని, ఏలాంటి ఆందోళన లేకుండా హారు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో భవిష్య విద్యాసంస్థల అసోసియేట్ డిన్ అజయ్ కుమార్, ఇన్‌చార్జ్ అక్కిరాజు గోపాలకృష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ చికూరి సాయికృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు


**ప్రజాపక్షం/తిరుమలగిరి:** అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ బి హరిప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని అనంతారం గ్రామంలో బిక్కురువాగులో నుండి అక్రమ ఇసుక తరలింపును నిలువరించేందుకు ట్రాక్టర్లు వెల్లే మార్గాల్లో కందకాలను తవ్వించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవ్వరు కూడా ఇసుకను తరలించవద్దన్నారు. ఆయన వెంట ఎస్ఐ ఐ లయ్య, ఎఎస్ఐ నికోలస్, రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిసి రిజర్వేషన్లను 42శాతం కల్పిస్తామన్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కోకన్వీనర్ వీరబోయిన రవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కుల గణన సర్వేకు ప్రభుత్వం ఈనెల 16 నుండి 28 తేదీ వరకు ఇచ్చిన గడువును వివరాలు ఇవ్వని వారు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 42శాతం బిసి రిజర్వేషన్ ఇవ్వాలని తీర్మానం చేస్తామని, అన్ని రాజకీయ పార్టీలను ఢిల్లీకు తీసుఖెల్లి కేంద్రంపై వత్తిడి తీసుకవస్తామన్న హామీని నిలబెట్టుకోవాలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** మండల పరిధిలోని దోసపహాడ్ మూసి వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్ఐ కస్తాల గోపికృష్ణ తెలిపారు. గురువారం మండలంలోని అనంతారం క్రాస్ రోడ్డులు నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తరలిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## వృద్ధురాలి మెడలో పుస్తెలతాడు అపహరణ

**ప్రజాపక్షం/సూర్యాపేట(పెన్‌పహాడ్):** పొలం పనులకు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్న వృద్ధురాలి మెడలో నుండి పుస్తెలతాడును గుర్తు తెలియని దుండకులు అవహరించిన సంఘటన గురువారం మండలంలోని దోసపహాడ్ గ్రామంలో చోటు చేసుసుంది. ఎస్ఐ గోపికృష్ణ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కీత పిచ్చమ్మ వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు వెళ్లి తిరిగి నాగార్జునసాగర్ కాల్వ కట్టపై వస్తుండగా ఇద్దరు వ్యక్తులు మోటార్ సైకిల్‌పై వచ్చి ఆమెను మాటల్లో పెట్టి పుస్తెలతాడును అపహరించినట్లు తెలిపారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులతో ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు.

# గీత కార్మిక కుటుంబానికి పది లక్షల ఎక్స్‌గ్రేసియా మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/అనంతగిరి:** ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి పడి తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందిన పొలంపల్లి వీరయ్య కుటుంబానికి పది లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం అనంతగిరి మండలం ఖానాపురం గ్రామానికి చెందిన మృతుడు వీరయ్యను కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించడంతో అక్కడకి వెళ్లి సంతాపం వ్యక్తం చేశారు. రోజు వారిగా తాటి చెట్టు ఎక్కుటకు వెళ్లి ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుండి కాలుజారి కిందపడటంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారని, బిసి కార్పోరేషన్ నుండి దహన ఖర్చులకు 25వేలు తక్షణ సాయం అందజేయాలని కోరారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో జెర్రిపోతుల నాగేశ్వరరావు, కాసాని రాముడు, గాద వెంకన్న, ఉయ్యాల వెంకటయ్య, వెల్గూరి భాస్కర్, శ్రీరామ్ తదితరులున్నారు.

# ఆంగ్లభాషపై పట్టు సాధించాలి

### ఎంఇవో సలీం షరీఫ్




**ప్రజాపక్షం/కోదాడ:** భారత కోకిల సరోజిని నాయుడు జయంతి, జాతీయ మహిళ దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలో ఇంగ్లీష్ డే ప్రకటించి నిర్వహించడం అభినందనీయమని మండల విద్యాధికారి సలీంషరీఫ్ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో ఆంగ్లభాష దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు ఆంగ్లభాషలో కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి చెందితే భవిష్యత్‌లో ఉపాధి అవకాశాలు, ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని, భారత స్వాతంత్ర పోరాటంలో బహుబాషా ప్రావీణ్యతను కలిగి, కవిత ప్రపంచంలో పేరుగాంచిన సరోజిని నాయుడు చేసిన విశేష కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి మార్కేండేయ, ఉపాధ్యాయులు మీనాక్షి, కె.రామకృష్ణ, కనకమ్మ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడలో ఆంగ్లభాష దినోత్సవం**

ఇటీవల ప్రభుత్వం సరోజని నాయుడు జయంతిని ఆంగ్లభాష దినోత్సవంగా జరుపుకోవాలనే అదేశాల మేరకు గురువారం తేజ పాఠశాలలో విద్యార్థులకు



సరోజని నాయుడు జీవిత చరిత్రపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అప్పారావు మాట్లాడుతూ ఆంగ్లభాష ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం సరోజని నాయుడు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రటరీ సంతోష్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ సోమనాయక్, ఇన్‌ఛార్జులు రామ్మూర్తి, రేణుక, ఉపాధ్యాయులు అశోక్, రమేష్, నవ్య, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో ఎక్స్‌గ్రేషియా ఇప్పించేందుకు కృషి : కెల్ఎన్ ప్రసాద్‌గౌడ్



**ప్రజాపక్షం/అనంతగిరి:** ఖానాపురం గ్రామానికి చెందిన పొలంపల్లి వీరయ్య గీత కార్మికుడు తాటిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి మరణించాడు. ఆయనను పోస్టుమార్టం నిమిత్తం కోదాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకవచ్చారు. విషయం తెలుసుకున్న కౌండిన్యగౌడ్ సంఘం జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు, న్యాయవాది కెఎల్ఎన్ ప్రసాద్ మృతదేహంపై పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చనిపోయిన గీత కార్మికుడు వీరయ్యకు రాష్ట్ర నీటిశాఖ మంత్రి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ ఎంఎల్ఎ పద్మావతిరెడ్డిల సహకారంతో ఎక్స్‌గ్రేషియా ఇప్పించేందుకు కృషి చేస్తానని, ప్రభుత్వం పరంగా వచ్చే సదుపాయాలకు కల్పించి కుటుంబానికి అండగా ఉంటానని అన్నారు. ఆయన వెంట కౌండిన్య గౌడ సంఘం నాయకులు ఉయ్యాల వీరయ్య, గుండు వేలాద్రి, కాసాని రామయ్య, వెంకటేష్, అల్వాల రామయ్య, ఉయ్యాల వెంకటయ్య తదితరులున్నారు.

# అనాథాశ్రమంలో అన్నదానం



**ప్రజాపక్షం/మునగాల:** మండల పరిధిలోని ముకుందాపురం గ్రామ శివారులో ఉన్న ఇందిర ఆనాథవృద్ధాశ్రమంలో కోదాడ మండలం కాపుగల్లు గ్రామానికి చెందిన నల్లూరి లక్ష్మయ్య వర్ధంతి సందర్భంగా తన కుమారుడు రవి వృద్ధులకు గురువారం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లూరి సునిత, గణేష్, నిఖిత, పంగుళూరి రాధ ప్రసాద్, ఆశ్రమ నిర్వాహకురాలు విజయమ్మ, కోఆర్డినేటర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## మాజీ మంత్రి, ఎమ్మెల్యేకు పెద్దగట్టు జాతర ఆహ్వానం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** ఈనెల 16 నుండి ప్రారంభం కానున్న శ్రీశ్రీశ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) జాతరకు రావాలని మాజీ మంత్రి, సూర్యాపేట శాసన సభ్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు ఆహ్వానం పత్రికను అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా వారు కలిశారు. ఆహ్వానం పలికిన వారిలో ఆలయ కమిటీ చైర్మన్ పోలేబోయిన నర్సయ్య యాదవ్, ఆలయ ఈఓ కుశలయ్య, బిఆర్ఎస్ నాయకులు ఎస్‌కె బాషా మియా, మద్ది శ్రీనివాస్ యాదవ్, నాగరాజు యాదవ్ ఉన్నారు.

## ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను శిక్షించాలి

### బహుజన నాయకులు రాయిరాల సుమన్



**ప్రజాపక్షం/మునగాల:** ఇటీవల జిల్లాలో కుల దురహంకార హత్యకు గురైన మాల బంటి కేసులో ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని, ఇలాంటి దురహంకార హత్యలు భవిష్యత్‌లో జరగకుండా ఉండేలా చేయాలని బహుజన నాయకుడు రాయిరాల సుమన్ అన్నారు. గురువారం మాలబంటి కుటుంబాన్ని పరమార్శించారు. అనంతరం ఆయన చిత్ర పటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఎస్సీ కమిషన్ చైర్మన్ వచ్చిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలు బంటి ఇంటిని, కుటుంబాన్ని సందర్శించకపోవడం కేసును ఎంతలా నీరుకారుస్తున్నారో అర్థం అవుతుందన్నారు. ఆయన వెంట బహుజన నాయకులు పాల్గొన్నారు.

## సాయిబాబా మందిరంలో అన్నదానం



**ప్రజాపక్షం/మునగాల:** అన్ని దానాల్లో కన్న అన్నదానం మిన్న అని దేవాలయ నిర్వాహకులు దేవినని రవికుమార్, తడకమళ్ల శ్రీనివాస్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నాగార్జున సాగర్ ఎడమకాలువ సమీపంలోని అయ్యప్పస్వామి దేవాలయ ప్రాంగణంలో షిర్డి సాయిబాబా మందిరంలో సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కుందురు సీతరాములుసునిత దంపతులు ఏర్పాటు చేసిన అన్నదానంను వారు ప్రారంభించారు. ప్రతి వారం దేవాలయంలో అన్నదానం నిర్వహిస్తున్నామని, దాతలు ముందుకు వచ్చి దేవాలయ అభివృద్ధికి తోడ్పాటునందించాలన్నారు. ఈకార్యక్రమంలో బాలాజీ, పెనుగొండ చలపతి, కుందురు వీరభద్రం, వెంకటనారాయణ, కోదాటి శ్రీనులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే పరామర్శ



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్ గౌడ్ తండ్రి మారిపెద్ది కోటయ్య ఇటీవల ప్రమాదవశాత్తు తలకు గాయం కావడంతో జిల్లా కేంద్రంలోని కమల ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి గురువారం ఆసుపత్రికి చేరుకొని వెంకటయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరారు. ఆయన వెంట తుంగతుర్తి మాజీ శాసన సభ్యులు గాదరి కిషోర్ కుమార్, రాష్ట్ర నాయకులు వంటెద్దు నర్సింహ్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# 'భారత కోకిల'కు నివాళులు

ప్రజాపక్షం/చిట్యాల : భారత స్వాతంత్ర్య సమరయోధురాలు, ప్రముఖ కవి, భారత కోకిల బిరుదాంకితురాలు సరోజినీ నాయుడు జయంతి కార్యక్రమాన్ని నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సరోజిని నాయుడు జయంతి రోజును ఆంగ్ల భాషా దినోత్సవాన్ని జరుపుకోవాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలో పని చేస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలియజేశారు. శాలువాలతో వారిని సత్కరించారు. దేశానికి నాయుడు చేసి సేవలను, సాహితీ రంగం పట్ల ఆమెకు గల మక్కువను వక్తలు ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పెద్ది నరేందర్, ఉపాధ్యాయ బృందం



బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, నమ్ముల ఆనందకుమార్, పెద్ది పద్మ, షేక్ షమీమున్నీసా బేగం, ఎం.ధనలక్ష్మి, ఎస్.జ్యోతి, పి.స్వాతి, పి.రమాదేవి, ఎన్.మాధవి, జుబేదా, కె మౌనిక, సిహెచ్ ప్రసన్న, ఎస్ కీర్తి, బి.స్వప్న, జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్ మృతి బాధాకరం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : మండల పరిధిలోని గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన జనం సాక్షి రిపోర్టర్ ఖాజా మొయినోద్దీన్ తండ్రి షేక్ మహబూబ్ (85) మృతి బాధాకరం అని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. గురువారం మహబూబ్ పార్థివ దేహానికి ఎంఎల్‌ఏ బాలునాయక్ పూలమాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మహబూబ్ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఏసిఎస్ చైర్మన్ డా.వేణుధర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ బొడ్డుపల్లి సైదులు, మాజీ ఎంపిటిసి శంకర్‌నాయక్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, ఏకుల సురేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో విద్యా రంగం అస్తవ్యస్తం




ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : తెలంగాణలో విద్యా శాఖకు మంత్రిని నియమించకపోవడం వలన రాష్ట్రంలో విద్యా రంగం అస్తవ్యస్తంగా మారిపోయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్‌నాయక్, డివిజన్ కార్యదర్శి బుడిగె వెంకటేష్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ 6వ మండల మహాసభలో వారు మాట్లాడుతూ ఒక పక్క గురుకులాలలో ఫుడ్ పాయిజన్‌తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యా సంస్థలలో అరకొర సౌకర్యాలతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్‌లో 30 శాతం నిధులు కేటాయించి విద్యా రంగాన్ని అభివృద్ధి చేయాలని అన్నారు. ఈనెల 19, 20 తేదిలలో జిల్లా కేంద్రంలో నిర్వహించే ఎస్ఎఫ్ఐ 45వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిద్ధు, విజయ్, శివసాయి, మురళి, త్రిష, శైలజ, దినేష్, రాము, శరత్, నందిని తదితరులు పాల్గొన్నారు.

## చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాపక్షం/ రామన్నపేట: చేనేత వృత్తిదారులు, కార్మికులు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చేనేత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళిశాఖ ఏడీ సాయికుమార్, కాటన్ చేనేత సహకార సంఘం అధ్యక్షుడు జెల్లా వెంకటేషంలు అన్నారు. స్థానిక టెర్రీ కాటన్ చేనేత సహకార సంఘంలో గురువారం చేనేత వృత్తిదారుల నుంచి నేతన్న పొదుపు పథకం దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతన్నకు చేయూత త్రిఫ్ట్ ఫండ్ పథకం ప్రారంభించారని, అర్హులైన ప్రతి నేతన్న దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈనెల 15 వరకు దరఖాస్తులను స్వీకరించి మరుసటి రోజున అర్హులను గుర్తిస్తామన్నారు. జిల్లాలో గతంలో 11వేల మంది నేతన్నలకు పథకం వర్తించిందని, ప్రస్తుతం నాలుగువేల దరఖాస్తులు వస్తాయని అంచనా వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీడీఈ



శ్రవణ్, చేనేత సహకార సంఘం డొంత నాగరాజు, నేత వృత్తిదారులు సంగిశెట్టి నారాయణ, సత్యనారాయణ, దొంత శ్రీరాములు, సత్తయ్య, అంబరుషి, వెంకటేశం, జానకి రాములు, రవ్వ నరసింహా, సంగిశెట్టి బాబు, చందు తదితరులు పాల్గొన్నారు.

## కారు-ద్విచక్ర వాహనం ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు


ప్రజాపక్షం/నందికొండ: కారు ద్విచక్ర వాహనం ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలైన ఘటన గురువారం నందికొండ మున్సిపాలిటీలోని స్థానిక హిల్ కాలనీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే అక్కడున్న ప్రత్యక్ష సాక్షులు తెలిపిన సమాచారం ప్రకారం స్థానిక హిల్ కాలనీకి చెందిన తిరుపతి(45) తన ద్విచక్ర వాహనం మీద స్థానిక పైలాన్ కాలనీ నుండి తన సొంత పనులు ముగించుకొని హిల్ కాలనీ వైపు వస్తుండగా అదే సమయంలో పైలాన్ కాలనీలోని పాలిటెక్నిక్ కళాశాలలో అధ్యాపకుడుగా పని చేస్తు వ్యక్తి తన కారులో హిల్ కాలనీ నుండి పైలాన్ కాలనీ వైపు వెళుతుండగా స్థానిక టౌన్ పార్క్ ముత్యాలమ్మ గుడి మూలమలుపు వద్ద ద్విచక్ర వాహన దారుడు తన గృహానికి చేరుకునే నిమిత్తం కింది రోడ్డు వైపు వాహనాన్ని మళ్లించే క్రమంలో హఠాత్తుగా ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనం మీద తనతో పాటు ప్రయాణిస్తున్న తన మనవరాలు సింధు (9) అనే చిన్నారి ముఖం, కాళ్ళు, చేతులకు తీవ్ర గాయా



లై రక్త స్రావం జరగడంతో వెంటనే వారిరువురిని స్థానిక ఏరియా కమలా నెహ్రూ ఆసుపత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స చేసిన అనంతరం వైద్యుల సూచనల మేరకు వారిని మెరుగైన చికిత్స కోసం మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించడం జరిగింది. గతంలో దశాబ్దలకాలంగా ఈ మలుమలుపు వద్ద అనేక రోడ్డు ప్రమాదాలు సంభవించి ప్రాణాలు పోగొట్టుకున్న ఘటనలు కోకొల్లలు. ఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక పోలీసులు తెలిపారు.

## ఘనంగా ప్రారంభమైన మినీ సమ్మక్క సారక్క జాతర వేడుకలు

ప్రజాపక్షం/గుండాల: యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని సీతారాంపురం గ్రామంలో గురువారం మిని సమ్మక్క సారక్కల జాతర వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జాతర నిర్వాహక అధ్యక్షులు వట్టిపల్లి రేణుకబిక్షపతి మాట్లాడుతూ మిని సమ్మక్క సారక్కల జాతర వేడుకలను చుట్టు పక్కల గ్రామాల నుండే కాకా ఇతర ప్రాంతాల నుండి భారీ సంఖ్యలో భక్తులు వచ్చి తమ మొక్కులు తీర్చుకుంటారని అన్నారు. జాతరకు చేరుకోవడానికి సరైన రోడ్డు మార్గం లేదని, ప్రతి సంవత్సరం జాతర సమయంలో రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య ప్రత్యేక చొరవ తీసుకొని ఆలయం వద్దకు రోడ్డు మార్గం వేసే



విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీను, శ్రీశైలం, జోగుస్వామి, పాండు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందచేత



ప్రజాపక్షం/ రామన్నపేట: మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నోముల స్వామి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు, సర్పంచ్‌ల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు గంగుల వెంకటరాజిరెడ్డి కార్యకర్తలకు అండగా ఉంటానని తెలిపి స్వామి కుటుంబానికి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి.అక్రమ్, చల్లా సత్యప్రకాశ్, నోముల మల్లేష్, నోముల ప్రవీణ్, విష్ణు, సుర్వి సతీష్, నోముల వంశీ, స్వామి, రామచంద్రం, నోముల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



ప్రజాపక్షం/ రామన్నపేట: స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు 42 శాతం ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ కులగణన సర్వేలో పాల్గొనని వారికి ఈ నెల 16 నుంచి 28 వరకు మరో అవకాశం ఇచ్చినందున అందరు వారి సమాచారం ఇవ్వాలన్నారు. మార్చిలో జరిగే అసెంబ్లీ సమావేశంలో 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని తీర్మానం పెట్టామని, అన్ని రాజకీయ పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తి తెస్తామని చెప్పిన మాటలను నిలబెట్టుకోవాలన్నారు. సర్వే అయిన తరువాత కులాల వారీగా పూర్తి వివరాలను ఆర్థిక, సామాజిక, రాజకీయ పరిస్థితిపై సమగ్ర సమాచారం తెలపాలన్నారు.

## మందకృష్ణకు సత్కారం



ప్రజాపక్షం/చిట్యాల : పద్మశ్రీ అవార్డును పొందిన ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగను నల్లగొండ జిల్లా చిట్యాల మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు గురువారం హైదరాబాద్‌లోని అతని నివాసంలో కలిసి అభినందనలు తెలియజేశారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు. గత 30 సంవత్సరాలుగా ఎస్‌సి వర్గీకరణ కోసం పోరాటం చేసి సాధించి ఎస్‌సి సామాజిక వర్గానికి సముచితమైన న్యాయం చేసిన మందకృష్ణ చాలా గొప్ప వ్యక్తిగా వారు అభివర్ణించారు. అతనికి కేంద్ర ప్రభుత్వ పద్మశ్రీ అవార్డుతో సత్కరించడం సంతోషదాయకమని అన్నారు. మందకృష్ణను కలిసిన వారిలో ఎంఆర్‌పిఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇంఛార్జ్ మేడి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్, నాయకులు పెరిక లింగస్వామి, ఎరసాని సోమయ్య, బుస్సు శంకర్, మేడి కృష్ణ, జోగు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సిసిరోడ్డుకు విరాళం అందజేసిన న్యాయవాది శరత్‌బాబు

ప్రజాపక్షం/కోదాడరూరల్: మండల పరిధిలోని గణపవరం గ్రామంలో శ్రీ వరవర రంగనాయకస్వామి దేవాలయంకు సిసిరోడ్డు నిర్మాణానికి న్యాయవాది సాధు శరత్‌బాబు దంపతులు 3.25 లక్షల రూపాయలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా సాధు శరత్‌బాబును ఆలయ కమిటీ ధర్మకర్తలు, గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్ల సీతారామిరెడ్డి, ఇర్ల లక్ష్మారెడ్డి, చిట్టా వెంకట్రావమ్మ రాంరెడ్డి, సింగారెడ్డి, హిమబిందు, ఇర్ల నారపరెడ్డి, జాబిశెట్టి నాగప్రసాద్, బండి చిన్న కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంత నిధులతో పైప్‌లైన్



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** యాదగిరిగుట్ట మండలం దాతర్‌పల్లి గ్రామంలో సాగు నీరు కోసం రైతులు, గ్రామస్తుల, కోరిక మేరకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య నీటి విడుదల చేస్తున్న సందర్భంలో దాతర్ పల్లి గ్రామంలోని గీతా కార్మికులకు, వ్యవసాయ రైతులకు వాగులో రాకపోకలకు ఇబ్బంది ఉండటంతో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సొంత నిధులతో పైపులు వేయించారు. అదేవిధంగా నీటి విడుదలకు సంబంధించిన OT2 కెనాల్ దగ్గర నుండి జంగంపల్లి వైపు వెళ్లే నీటి కాలువ పూడుక తీత పనులును గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు కల్నే భాస్కర్ తన సొంత ఖర్చులతో చేయించారు.

## శెట్టి సురేష్‌నాయుడు జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/కోదాడరూరల్ :** కూచిపూడి మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు శెట్టి సురేష్‌నాయుడు జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కోదాడ మాజీ ఎంఎల్ఎ బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ ఎంపిపి చింతా కవితారెడ్డి, మాజీ పిఎసిఎస్ చైర్మన్ ముత్తవరపు రమేష్‌లు హాజరై కేక్ కట్‌చేయించి శుభాకాంక్షలు తెలిపారు.

## కుష్టు వ్యాధి నివారణ సమాజం బాధ్యత




**ప్రజాపక్షం/నల్లగొండ (నకిరేకల్) :** కుష్టు వ్యాధి నివారించడంలో సమాజంలోని పౌరులందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని తాటికల్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న అన్నారు. గురువారం పాఠశాలలో ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కుష్టు వ్యాధి నివారణ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ హెచ్ పి ఈశ్వరి విద్యార్థుల చేత కుష్టి వ్యాధి నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు, డాక్టర్ సాగర్ల సత్తయ్య, నూకల జానయ్య, వైద్య సిబ్బంది ఏఎన్ఎంలు అనిత, రూప, హెల్త్ అసిస్టెంట్ ఎల్లయ్య, ఆశా కార్యకర్తలు శోభ, సరళ, రజిని తదితరులు పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతికి రావాలని ఎమ్మెల్యేకి ఆహ్వానం

**ప్రజాపక్షం/భువనగిరి :** బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహరాజ్ 286వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని భువనగిరి నియోజకవర్గ ఉత్సవ కమిటీ చైర్మన్ కేతావత్ చిరంజీవి నాయక్ తెలిపారు. ఈ మేరకు భువనగిరి జిల్లా కేంద్రంలోని రావి భద్రరెడ్డి పంక్షన్ హాల్లో సంత్ సేవాలాల్ మహరాజ్ వేడుకలకు అన్ని ఏర్పాట్లు చేస్తునట్టు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా ఉదయం నుంచి భక్తులు సేవాలాల్ మహరాజ్‌కి పూజలు నిర్వహిస్తారని, ఉదయం 9:21 గంటలకు మహా భోగ్ జరుగుతుందన్నారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని తెలిపారు. వైభవంగా జరిగే ఈ వేడుకలకు హాజరు కావాల్సిందిగా కోరుతూ భువనగిరి నియోజకవర్గానికి చెందిన గిరిజన నాయకులు, సేవాలాల్ ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో



భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందించామని చిరంజీవి నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు నరసింహ, దరావత్ పాండు నాయక్, బానోతు నరసింహ, ముడావత్ రాజేందర్, రాములు నాయక్, కునుసోతు మంజీ నాయక్, బుక్యా రమేష్, బుక్యా రఘు నాయక్, రవీందర్ నాయక్, మధన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో గోదావరి జలాలు అందించాలి

**ప్రజాపక్షం/గుండాల :** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలంలోని అన్ని గ్రామాలకు గంధమళ్ళ రిజర్వాయర్ నుండి బిక్కేరు వాగు ద్వారా గోదావరి జలాలు అందించాలని రైతు పోతరబోయిన సత్యనారాయణ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రెండు పర్యాయాల గోదావరి జలాలను గందమళ్ల రిజర్వాయర్ నుండి బిక్కేరు వాగు ద్వారా నీటిని విడుదల చేసిన నీరు కేవలం అంబాల చెక్ డ్యాం వరకు మాత్రమే రావడం జరుగుతుందని రెండు పర్యాయాల ఇదే పరిస్థితి నెలకొందని, ఇంకా 18 కిలోమీటర్ల పొడవునా నీటిని పారించి ఆయకట్టు రైతులను ఆదుకోవాలని ఆయన ప్రభు



త్వాన్ని కోరారు.

## ఉపాధ్యాయులు ఉత్తమ సమాజ నిర్మాతలు



**ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనది**
**సిస్టర్ ఆఫ్ సెయింట్ ఆన్స్ గుంటూరు ప్రొవైన్షియల్ శౌరిలమ్మ**

**ప్రజాపక్షం/కోదాడ :** సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైదని సిస్టర్ ఆఫ్ సెయింట్ ఆన్స్ గుంటూరు ప్రొవైన్షియల్ శౌరిలమ్మ అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని సెయింట్ జోసెఫ్ సిసిఆర్ విద్యాలయంలో ఉపాధ్యాయురాలుగా పని చేసి పదవి విరమణ పొందిన ఏరువా స్లివా సిస్టర్‌గా 50 సంవత్సరాలుగా పూర్తి చేసుకున్న సందర్భంగా గోల్డెన్ జుబ్లీ వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ ఆన్‌జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ ఉపాధ్యాయురాలుగా విద్య అంతంత మాత్రంగానే ఉన్న ఆ రోజుల్లో ఉన్నత చదువులు చదివి ఎంతోమంది విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారు జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదిగేందుకు విద్యా పురోగతికి సిస్టర్ ఏరువా స్లివా ఎంతగానో కృషి చేశారని అన్నారు. అనంతరం శాలువా పూలబొకేలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విశ్రాంత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సరోజినినాయుడు జయంతి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** భారత తొలి మహిళా గవర్నర్, గాన కోకిల సరోజినినాయుడు జయంతి సందర్భంగా ఆంగ్ల భాషా దినోత్సవాన్ని గురువారం పట్టణంలోని బకల్‌వాడి ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సరోజినినాయుడిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోని ముందుకెళ్లాలన్నారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పలు పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:** పిఏ పల్లి మండల పరిధిలోని యాల్లపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి గుండాల గోవిందు గారు గత కొన్ని రోజుల క్రితం మరణించగా గురువారం దశదినకర్మ సందర్భంగా గుండాల గోవిందు చిత్రపటానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పుష్పాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్, యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు ముచ్చర్ల ఏడుకొండల్ యాదవ్, ఎంపిటిసి నారాయణ నాయక్, గ్రామ నాయకులు శంకర్, వాగ్య,కొండల్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసిన వెంకన్న



**ప్రజాపక్షం/చండూరు :** తెలంగాణ రాష్ట్ర మాజీ ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావును గురువారం చండూరు మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కోడి వెంకన్న మర్యాదపుర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు మాజీ ఎంఎల్ఎ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, నకిరెకల్ మాజీ ఎంఎల్ఎ చిరుమర్తి లింగయ్య , బిఆర్ఎస్ నాయకులు ఇరిగి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే, మాజీ సీఎల్పీ నేత



**ప్రజాపక్షం /హాలియా:** జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టిపోలు యాదగిరి కుమారుడు హేమంత్ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే జై వీర్‌రెడ్డి, మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డిలు హాజరయ్యారు. గురువారం వజ్రతేజ మిల్లు వద్ద ఏర్పాటుచేసిన వివాహ వేడుకల్లో వీరు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. వీరితోపాటు శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మాజీమంత్రి గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి, స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భాస్కరరావు, కంచర్ల భూపాల్ రెడ్డి, గాదరి కిషోర్ వివిధ పార్టీలకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

## సన్‌షైన్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/చండూరు :** చండూరు మున్సిపల్ కేంద్రంలోని సన్‌షైన్ పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. విద్యార్థులు ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా, రాజకీయ నాయకులుగా, ఉపాధ్యాయులు పాత్రలో తమ ప్రతిభను కనబర్చారు. ఎంఈఓ, డిఈఓ, కలెక్టర్ ,ఎస్పీ పాత్ర వేషదారణలతో పాఠశాలలో ప్రతి తరగతిని పర్యవేక్షిస్తూ పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల ద్వార విద్యార్థులు ఉపాధ్యాయుల బాధ్యతలు, అధికారుల బాధ్యతలు, ప్రజాప్రతినిధుల బాధ్యతలు తెలుసుకునే అవకాశం కలుగుతుందని అన్నారు. దీని ద్వార పాఠశాల స్థాయిలోనే విద్యార్థులకు భవిష్యత్తులో సమాజంలో ఏ విధంగా ముందుకు సాగాలో ఏది మంచిది, ఏది చెడుది అనే విషయాలు తెలుస్తాయని అన్నారు. అనంతరం ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మా, ప్రిన్సిపాల్ రవికాంత్, వినయ్, లతీఫ్ పాష, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ ముద్రణకు సీల్డ్ కొటేషన్లు సమర్పించాలి

**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికల నిమిత్తం బ్యాలెట్ పేపర్ల ముద్రణకు ఆసక్తి గల ప్రింటింగ్ ప్రెస్ వారు ఈనెల 17లోపు సీల్డ్ కోటేషన్లు సమర్పించాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిటిసి జెడ్పిటిసి ఎన్నికలు 2025 నిమిత్తం బ్యాలెట్ పేపర్లు ముద్రణ చేయుటకు ఆసక్తి గల ప్రింటింగ్ ప్రెస్ షాపు వివరాలు, రోజు వారి ముద్రణ సామర్థ్య వివరాలతో ఈనెల 17న మధ్యాహ్నం రెండు గంటల లోపు ముఖ్య కార్య నిర్వహణ అధికారి జిల్లా ప్రజాపరిషత్ ఖమ్మం నందు సీల్డ్ కోటేషన్లు సమర్పించాలన్నారు. ఈనెల 19న సాయంత్రం నాలుగు గంటలకు జిల్లా కొనుగోలు కమిటీ ద్వారా ముద్రణ ధరలను ఫైనల్ చేసే సమావేశానికి హాజరు కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.

## మధిర ఎస్‌హెచ్‌ఓగా రుత్వికిసాయి బాధ్యతలు స్వీకరణ



**ప్రజాపక్షం/ మధిర :** మధిర ఎస్‌హెచ్‌ఓగా ఐపిఎస్ రుత్విక్ సాయి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు నెలలు ట్రైనింగ్ పిరియడ్‌లో ఉంటానని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటానన్నారు. అలాగే యువత మత్తు పదార్ధాలకు బానిసకాకండా దూరంగా ఉండాలని, నిషేదిత గంజాయి లాంటి మత్తు పదార్ధాలు అమిన్నా, కొన్న చట్టపరమైన చరర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు సహకరించాలని సూచించారు.

## విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలి

**ప్రజాపక్షం/ మధిర రూరల్ :** రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని హెచ్‌ఎం నండూరి విజయశ్రీ సూచించారు. గురువారం మర్లపాడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్నల్ మార్క్స్ వెరిఫికెషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం పదవ తరగతి పరీక్షలకు సంబంధించి ఉపాధ్యాయులకు తగిన సూచనలు, సలహాలిచ్చారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు సరైన తరిపీదు ఇవ్వాలని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయుల రికార్డులను పరిశీలించి విద్యార్థులకు మార్కులను కేటాయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం ఎస్‌కె.సాబీర్ బేగం, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి




**ప్రజాపక్షం/వేములపల్లి:** విద్యారంగ సమస్యలు, హాస్టల్ సమస్యలు, మెస్ ఛార్జీలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర సమస్యలపై ఎస్ఎఫ్ఐ సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ అన్నారు. ఎస్ఎఫ్ఐ మండల మహాసభ గురువారం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్ట సంపత్ అధ్యక్షతన మండల కేంద్రంలో జరిగింది.ఈ మహాసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. ప్రతి మండల కేందదంలో మోడల్ స్కూల్ , ఎస్‌సి,ఎస్‌టి, బీసీ సంక్షేమ హాస్టల్‌లకు సొంత భవనాలు ఎర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మాతంగి కార్తీక్, పుట్ట సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో పాటు మరొక 13 మందితో మండల కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి పాలూరి గోవర్ధన, డివైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, మండల నాయకులు వడ్డాగాని సైదులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ స్థాయిలో విద్యాబోధన అందించాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు డిజిటల్ స్థాయిలో విద్యాబోధన అందించేందుకు ప్రతి పాఠశాలకు మూడు ఐఎఫ్‌బీ పరికరాలను అందించడం జరిగిందని, అందుకు అనుగుణంగా విద్యాబోధన అందించాలని గణిత ఉపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్‌నాయక్ అన్నారు. గురువారం పట్టణంలోని బకల్వాడి పాఠశాలలో ఏర్పాటు చేసిన గణితం సబ్జెక్ట్ సమావేశం నిర్వహించగా ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రిసోర్స్‌పర్సన్ల ద్వారా శిక్షణ అందించడం జరిగిందన్నారు. ఈ శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, పండిత్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, లోక్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇంగ్లీష్ దినోత్సవం



**ప్రజాపక్షం/నల్లగొండ (నకిరేకల్) :** ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు సరోజినీ నాయుడు జయంతి సందర్భంగా తెలంగాణ ఆంగ్ల దినోత్సవాన్ని గురువారం తాటికల్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ప్రజ్ఞాపురం వెంకన్న అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు వ్యాస రచన ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ ఇంగ్లీష్ నేర్చుకోవడం వల్ల ప్రపంచంలో ఎక్కడైనా జీవించవచ్చని, కమ్యూనికేషన్ స్కిల్స్ పెంచుకోవడం వల్ల ఉన్నత ఉద్యోగాలు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు మోసంగి హరీష్ చంద్ర, ఉపాధ్యాయులు మార్త రాములు డాక్టర్ సాగర్ల సత్తయ్య నూకల జానయ్య చంద్రకళ ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో హెచ్‌బీఏఐ లక్షణాలు కనిపించలేదు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** హైలి పాథోజెనిక్ ఏవియన్ ఇన్‌ఫ్లూఎంజాకు సంబంధించిన లక్షణాలు మిర్యాలగూడ డివిజన్‌లోని పౌల్ట్రి ఫామ్‌లలో కనిపించలేదని, ఆందోళన చెందవద్దని మిర్యాలగూడ పశు సంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, మిర్యాలగూడ పశువైద్యాధికారి డాక్టర్ కె.శంకర్ రావులు తెలిపారు. గురువారం పశువైద్యశాలలో వారు మాట్లాడుతూ డివిజన్‌లోని గ్రామాల్లో కోళ్ల ఫారాలను పరిశీలించగా కోళ్లకు ఎలాంటి వ్యాది లక్షణాలు లేవన్నారు. లక్షణాలు లేకుండా కోళ్లు చనిపోతే రైతులు దగ్గరలో ఉన్న పశువైద్యశాలకు సమాచారం అందించాలన్నారు. చనిపోయిన కోళ్లను పూడ్చిపెట్టాలన్నారు. వారి వెంట పశువైద్య శాఖ వైద్యాధికారి ఎన్.దుర్గా రమాదేవి ఉన్నారు.

## ఎమ్మెల్యే సామేల్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదు



**ప్రజాపక్షం/తిరుమలగిరి:** తుంగతుర్తి శాసన సభ్యులుగా గెలిచి అనతికాలంలోనే నియోజకవర్గాన్ని రూ. 1300కోట్లతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్‌ను మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ విమర్శిస్తే ఊరుకునేది లేదని మండల పార్టీ అధ్యక్షులు వై.నరేష్ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ఎన్నో ఉద్యమాల్లో కీలకంగా పని చేసిన ఎమ్మెల్యే మందుల సామేల్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో 50వేల ఓట్ల మెజార్టీతో గెలిచారన్నారు. గత పాలకులు చేసిన భూ దందాలు, ఇసుక అక్రమ రవాణ గుర్తించిన ప్రజలు ఇక్కడి నుండి తరిమికొట్టారన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యేపై కావాలనే అసత్య ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు. ఈ సమావేశంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ జుమ్మిలాల్ నాయక్, ఎస్‌టి సెల్ అధ్యక్షులు ప్రేమ్ ప్రసాద్, నాయకులు దూపటి మల్లయ్య, నాయిని కృష్ణ, రాజశేఖర్, మోహన్, సుధాకర్, అబ్బాస్, బిచ్చు నాయక్, రామోజీ పాల్గొన్నారు.

## ఫాస్ట్‌ఫుడ్ అండ్ జ్యూస్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాపక్షం/దేవరకొండ :** పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన మిలన్స్ ఫాస్ట్ ఫుడ్ అండ్ జ్యూస్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరై మిలన్స్ ఫాస్ట్ ఫుడ్ అండ్ జ్యూస్ సెంటర్‌ను ప్రారంభించి దుకాణ యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దుకాణ యజమాని ఎమ్మెల్యే బాలునాయక్‌ను శాలువాతో సత్కరించారు. ఈకార్యక్రమంలో మాజీ మునిసిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ డా.వేణుధర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు యూనుస్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బాబురాం, తౌఫిక్, సైదులు, నజీర్, రహమ్మద్, కైసర్, బారీ, ఖాజా పాల్గొన్నారు.

## ఘనంగా గరుడ సేవా



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** మండలంలోని గోపలాయపల్లి శ్రీవారిజాల వేణుగోపాల స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం గరుడ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్‌రెడ్డి దంపతులు, దేవాదాయ, ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ కే.భాస్కర్, అధిక సంఖ్యలో భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసాయి దత్త ఆశ్రమంలో రథం నిర్మాణ పనులు ప్రారంభం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** మిర్యాలగూడ రైల్వే కాలనీలోగల శ్రీసాయిదత్త ఆశ్రమంలో శ్రీషిరిడిసాయి రథం నిర్మాణ పనులు గురువారం ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున శ్రీనాగసాయి విగ్రహానికి, దత్తాత్రేయుడికి అభిషేకాలు నిర్వహించిన అనంతరం రథం నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, విక్రమ్, వాసు, అంజిబాబు, రవి, పద్మ, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికసాయం అందజేత



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** జిల్లా కేంద్రంలోని కుడకుడకు చెందిన బండారు సత్తయ్య ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న సూర్యాపేట మున్నూరుకాపు ట్రస్టు సభ్యులు గాలి శ్రీనివాస్ రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి మున్నూరుకాపు కుటుంబానికి ట్రస్టు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు మిర్యాల కృష్ణమూర్తి, నల్లగుంట్ల అయోధ్య, ఉప్పు శ్రీనివాస్, పిట్టల వెంకన్న, గాలి వెంకటేశ్వర్లు, తోట నరసయ్య, మండారపు దశరథ, రామారావు, మారబోయిన రేష్, తోట పిన్ని శ్రీనివాస్, మారబోయిన నర్సయ్య, బండారు సోమయ్య, అర్వయ్య, మాధంశెట్టి నాగేశ్వర్ రావు, రాధాకృష్ణ పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్లుగా నిలవాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్‌పాషా**



**ప్రజాపక్షం/పాల్వంచ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న జిల్లా యూత్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్‌ను గురువారం సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా ఒలింపిక్ జెండా ఊపి పరుగు పందెం పోటీలను ప్రారంభించారు. పట్టణ పరిధి శ్రీనివాసకాలనీలోని స్టేడియంలో జరుగుతున్న జిల్లా యూత్ అథ్లెటిక్స్ సెలక్షన్ ట్రయల్స్ కు సాబీర్‌పాషా ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ..గత సంవత్సరం భద్రాద్రి జిల్లా అథ్లెటిక్స్ రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్లుగా నిలవడం అభినందనీయమన్నారు. అదే స్ఫూర్తితో ఈ సంవత్సరం కూడా రాష్ట్ర స్థాయిలో ఛాంపియన్లుగా నిలవాలని కోరారు. జిల్లా క్రీడాకారులకు గ్రౌండ్స్, క్రీడా పరికరాలు, పుస్తకాలు అందించడానికి తనవంతు కృషి ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. జిల్లా, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో పతకాలు సాధించడం ద్వారా జిల్లాకు పేరు, గుర్తింపొస్తుందన్నారు. అనంతరం జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగేందర్ మాట్లాడుతూ..జిల్లాలో రాష్ట్ర, జిల్లా పోటీల నిర్వహణకు సాబీర్‌పాషా సహకారం మరువలేనిదని అన్నారు. జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ కె.మహీధర్ మాట్లాడుతూ..ఈ పోటీలకు జిల్లా నలుమూలల నుండి సుమారు 120 మంది హాజరయ్యారని అన్నారు. వారి నుండి 30 మంది అథ్లెట్లును ఎంపిక చేసి ఈ నెల 18న హైదరాబాద్ ఉస్మానియా యూనివర్శిటీ గ్రౌండ్‌లో జరగబోవు రాష్ట్ర యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్స్‌కు పంపుతామని తెలిపారు. ఈ ఎంపికలు జిల్లా అథ్లెటిక్ కోచ్‌లు పి.నాగేందర్, జన్ను గిరిప్రసాద్, కృష్ణ, ఉదయ, ఎర్రయ్య, పిడి శ్వేతలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొండలరావు, అడ్వకేట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సంవత్సరకాలం పూర్తి చేసుకున్న ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్



**ప్రజాపక్షం/వైరా:** ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ వైరా సబ్ ఇన్స్‌పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టి నేటికి సంవత్సరకాలం పూర్తి చేసుకున్నారు. హన్మకొండకు చెందిన వంశీకృష్ణ భాగ్యరాజ్ బిటెక్ పూర్తి చేసిన తర్వాత ఎస్సై ఉద్యోగం పొంది ఖమ్మం జిల్లాలో ప్రొబిషన్ పూర్తి చేసుకొని తొలి పోస్టింగ్‌గా వైరాలో బాధ్యతలు చేపట్టారు. 2024 ఫిబ్రవరి14న వైరా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వంశీకృష్ణ భాగ్యరాజ్ నేటికి సంవత్సరం పూర్తి చేసుకున్నారు. సంవత్సర కాలంలో శాంతి భద్రతల పరిరక్షణలో వంశీకృష్ణ భాగ్యరాజ్ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలను పాటిస్తూ వారి సూచనల మేరకు విధి నిర్వహణలో ఎక్కడ ఎలాంటి సంఘటన చోటు చేసుకోకుండా విధులు నిర్వహించారు. పోలీస్ సిబ్బందితో అందరితో కలిసిమెలిసి ఉంటూ క్రిందస్థాయి ఉద్యోగులైన వారి సూచనలు తెలుసుకొని ముందుకు వెళ్లారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల గురించి వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పట్ల యువతకు సూచనలు ఇవ్వడం క్రైమ్ రేట్ తగ్గించడంలో రాజీ ఫార్మలాను పాటించారు. సంవత్సరకాలం పూర్తి సందర్భంగా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ ప్రజాపక్షంతో మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని, భవిష్యత్తులో ఎంతో కలిగి ఉన్న యువత చదువుపై ఏకాగ్రత చూపించి ఉన్నతస్థాయికి ఎదిగి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని ఆయన సూచించారు. సంవత్సర కాలంలో వైరా పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహించడంలో ఏసిపి రెహమాన్, సిఐ సాగర్ అందించిన తోడ్పాటు ఎప్పటికి మరువలేనని అన్నారు. ముఖ్యంగా వైరా మండలంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు అన్ని వర్గాల ప్రజలు పోలీస్‌కు అందిస్తున్న సహాయ సహకరాలు ఫ్రెండ్లీ పోలీస్‌కి నిదర్శనమని ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ తెలిపారు.

# లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్, లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా ఆధ్వర్యంలో అన్నదానం




**ప్రజాపక్షం/వైరా:** వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ తోటకూర శ్రీకాంత్, వైరా క్లబ్ అధ్యక్షులు లయన్ చింతలపూడి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో అలిమికో సంస్థ వారు నిర్వహించిన క్యాంపుకు విచ్చేసిన వయోవృద్ధులు వికలాంగులకు శారీరక దివ్యాంగులకు ఇచ్చు వాకింగ్ స్టిక్స్ వాకర్స్ వినికిడి యంత్రాలు బ్యాటరీతో నడిచే ట్రైసైకిల్స్ కృత్రిమ కాళ్ళు కోసం వైరా నియోజకవర్గ వ్యాప్తంగా వైరాలో రైతువేదిక నందు నిర్వహించిన క్యాంపుకు లయన్ డాక్టర్ లగడపాటి చరిత, డాక్టర్ అవినాష్ ఆర్థిక సహాయంతో 500 మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ అలిమికో సంస్థ వారు నిర్వహించిన క్యాంపును వైరా నియోజక వర్గ ప్రజలు అందరు పాల్గొని వారు అందిస్తున్న పరికరాలను జాగ్రత్తగా వాడుకోవాలని గతంలో కూడా అలిమికో సంస్థ కలిసి క్యాంపు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎస్‌టి కోఆర్డినేటర్ వుంద్రు శ్యామ్‌బాబు, గంగవరపు కిషన్, జాలా పుల్లారావు, అబ్బూరి రమేష్, వుయ్యూరు రామకృష్ణ, మద్రికంటి రాంగోపాల్, పులి కృష్ణార్జున్‌రావు, గొల్లమందల బాబు, ఏపూరి రాజారావు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# నాగారంలో సిపిఐ గ్రామ శాఖ మహాసభ విజయవంతం

**- నాగారం గ్రామ శాఖ నూతన కమిటీ ఎన్నిక**



**ప్రజాపక్షం / పాల్వంచ :** మండల పరిధి నాగారం గ్రామంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) గ్రామ శాఖ మహాసభ విజయవంతమైంది. పొదిలి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సభకు ముఖ్యఅతిథిగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం పాల్గొని మాట్లాడారు. సీపీఐ పార్టీ నిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కరానికి అనేక ఉద్యమాలు నిర్వహించి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కాలం నుంచి ఇప్పటి వరకు ప్రజల తరపున నిలబడి లక్షలాది ఎకరాల భూములు పేదలకు పంచి, ఇంటి స్థాలాలు ఇప్పించి, స్థానిక సమస్యల కోసం అవిశ్రాంతంగా పోరాటం చేస్తూ ఎన్నో సాధించి పెట్టిందని, అందుకే కమ్యూనిస్టు పార్టీ ప్రజలలో ఎల్లకాలం మనగలుగుతుందని అన్నారు. నాగారం గ్రామంలో పేద ప్రజలందరూ కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా అభివృద్ధి కావాలని కోరారు. అనంతరం 21మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ కార్యదర్శిగా సాయిలు, వెంకన్న, సహాయ కార్యదర్శులుగా దేరంగుల రామయ్య, మహంకాళి, లాజర్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సభలో సీపీఐ పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, మండల నాయకులు నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# 18 ఎంపీటీసీలకు 94 పోలింగ్ కేంద్రాల గుర్తింపు

**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలం లోని 18 ఎంపీటీసీ లకు 94 పోలింగ్ కేంద్రాలను గుర్తించినట్లు నేలకొండపల్లి ఎంపీడీఓ యం. యర్రయ్య సూచించారు. మండల పరిషత్ కార్యాలయం లో గురువారం అఖిలపక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికలు ఎప్పుడొచ్చిన అన్ని సిద్ధం చేసినట్లు తెలిపారు. మండలంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని కోరారు. మండలం లోని పోలింగ్ కేంద్రాలపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గతంలో నేలకొండపల్లి ప్రభుత్వ జూనియర్ కాలేజీ లో ఉన్న మూడు పోలింగ్ కేంద్రాలను స్థానిక ఉన్నత పాఠశాలలో రెండు, సింగారెడ్డిపాలెం పాఠశాలలో ఒక కేంద్రంను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మండలం లోని పోలింగ్ కేంద్రాలు మొత్తం అదే స్థానంలో ఉన్నటు తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ మాణిక్యారావు మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చలికూర నాగరాజు, బోయిన వేణు, సూరేపల్లి రామారావు,పధానం నాగయ్య, కడియల నరేష్, బీజేపీ మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, సయ్యద్ మోహినుదీన్ తదితరులు పాల్గొన్నారు

# కస్తూరిబాలో విద్యార్థినులను కరిచిన ఎలుకలు



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** స్థానిక కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులను ఎలుకలు కరిచిన సంఘటన గురువారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈవిషయంపై వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక కస్తూరిబా పాఠశాలలో ఈనెల 11 రాత్రి విద్యార్థినిలు నిద్రిస్తున్న సమయంలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు కాకటి ఉచిత, కాకటి గోపికల కాళ్లపై ఎలుకలు కరిశాయి. మరుసటి రోజు బుధవారం ఉదయం పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కవితకు విద్యార్థినిలు తెలియజేయడంతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స అందించారు. ఈవిషయం ఎంఈవో సత్యనారాయణకు తెలియటంతో గురువారం హాస్టల్‌ను తనిఖీ చేశారు. అనంతరం దాడిలో గాయపడ్డ విద్యార్థినిలను పరామర్శించారు. హాస్టల్‌లో ఎలుకలను అరికట్టే విధంగా గమ్ము ప్యాడ్‌ను ఏర్పాటు చేయాలని స్పెషల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. ఇలాంటి సమస్య పునరావృతం కాకుండా చూసుకోవాలని ఆదేశించారు.

# దివ్యాంగుల యంత్ర పరికరాల కోసం 222 మంది దరఖాస్తు

**ప్రజాపక్షం/వైరా:** వైరాలో రైతువేదిక నందు అలిమికో సంస్థ వారు నిర్వహించిన దివ్యాంగుల క్యాంపుకు వయోవృద్ధులు వికలాంగులకు కొరకు ఇచ్చే వాకింగ్ స్టిక్స్ కృత్రిమ కాళ్ళు కోసం వైరా నియోజకవర్గంలోని అన్నిమండలాల దివ్యాంగులకు వైరాలో రైతువేదిక నందు క్యాంపు నిర్వహించారు. ఈ క్యాంపులో యంత్ర పరికరాల కోసం 222 మంది దరఖాస్తు చేసుకున్నారు. అందులో 208 మందిని అర్హత కలిగిన వారిగా గుర్తించారు. 13మందిని రిజెక్ట్ చేశారు. 208 మంది దివ్యాంగుల వివరాలను ఆన్‌లైన్ ద్వారా జిల్లా అధికాఉలకు పంపనున్నారు. ఈ కార్యక్రమంలో సిడిపివో బాలత్రిపుర సుందరి, సూపర్‌వైజర్లు శ్రీలక్ష్మి , జాన్‌బీ, సరిత, ఐసిడిఎస్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాలలో వికసించిన కుసుమం



**ప్రజాపక్షం/కారేపల్లి:** ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల కారేపల్లి ద్వితీయ సంవత్సరం ఎంపీసీ విద్యార్థి పొట్ట విక్రమ్ 100కి 86 పర్సంటైజ్ సాధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలకే వన్నె తెచ్చాడు. దీనిని పురస్కరించుకుని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ విజయకుమారి మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రభుత్వ జూనియర్ కళాశాల మీద నమ్మకముంచి, తమ పిల్లలను ప్రభుత్వ కళాశాల్లో చేర్పించాలని, వారిని ఇంతకు పదిరెట్లు మెరుగైన ఫలితాలను సాధించి తీరుతామని తెలిపారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విక్రమ్‌ను అభినందించారు.

# అంతరాష్ట్ర సరిహద్దుల్లో మూడు చెక్‌పోస్టులు

**ప్రజాపక్షం/భద్రాచలం :** బర్డ్ ఫ్లూ నివారణలో ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రంలోనికి దిగుమతి ఉవుతున్న కోళ్లను అరికట్టేందుకు రాష్ట సరిహద్దులైన తేగడ, అల్లిపల్లి, అశ్వారావుపేటలో పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలపారు. అంతరాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద ముమ్మర తనిఖీలు చేసి కోళ్ళు, గుడ్లు వాహనాలు వస్తుంటే వాటిని తిరిగి వెనక్కు పంపిస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని అన్ని పౌల్ట్రీ ఫామ్‌లను నిరంతరం పర్యవేక్షించేందుకు ఆర్‌ఆర్‌టి బృంధాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కోళ్లకు వైరస్ రాకుండా తీసుకోవాల్సిన ముందుస్తు జాగ్రత్తలను ఇప్పటికే వివరించారని, కోళ్లకు ఏదైనా సమస్య ఉంటే వెంటనే పశుసంవర్ధక శాఖ అధికారులకు తెలియజేయాలని సూచించారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**ప్రజాపక్షం/భద్రాచలం :** అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ జితేష్ వి పాటిల్ హెచ్చరించారు. గురువారం ఆయన చర్ల మండల పరిధిలోని చింతకుంట, మొగళ్లపల్లి ఇసుక ర్యాంపులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్టాక్ రిజిష్టర్‌లు,పాయింట్‌లను పరిశీలించారు. లోడింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సొసైటీ అందించి వే బిల్లులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక రీచ్‌లలో నిబంధనలు విరుద్ధగా వ్యవహరిస్తే సహించేంది లేదన్నారు. అనుమతులు లేకుండా అసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ శ్రీనివాస్‌తో పాటు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఆలయ ప్రాంగణాల్లో తులసి మొక్కలు నాటాలి

**ప్రజాపక్షం/భద్రాచలం :** ఆలయ ప్రాంగణాల్లో తులసిమొక్కలను విస్తృతంగా నాటాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం ఆయన పర్ణశాల ఆలయాన్ని సందర్శించారు. అనంతరం మాట్లాడుతూ ఔషదగుణాలు ఉన్న తులసి మొక్కలను పెద్దఎత్తున ఆలయ ప్రాంగణంలో నాటాలన్నారు. ఇందు కోసం దేవస్థానం వారు సూచించిన ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సరైన చర్యలు తీసుకోవాలని పంచాయితీ, దేవస్థానం అధికారులకు సూచించారు. ఆలయం ముందు విప్పపూలు అమ్ముకునే వారి వద్ద ఆగియన ఆయన వారి వివరాలు అడిగి తెలుసుకుని విప్ప పువ్వును కొనుగోలు చేశారు. ఆయన వెంట దేవస్థానం ఇఓ ఎల్ రమాదేవి, డిఇ రవీంధర్, అనీల్, శ్రీనివాస్ తదితరులున్నారు.

# యువకుడు ఆత్మహత్య

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు లోని ఖాన్‌ఖాన్ పేటలో చౌదరి హోటల్ వెనుక ఎస్టి కాలనీలో నివాసముంటున్న బెజవాడ శ్రీను (26) తనకి ఇంకా పెళ్లి కావడం లేదని ఎన్ని సంబంధాలు చూసినప్పటికీ తన తోటి వారికి పెళ్లి అయిపోతున్నావని తనకు పెళ్లి కావట్లేదని ఆలోచనలో ఉండి త్రాగుడుకు బానిసై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి చెల్లెలు శోభారాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హరిత తెలిపారు.

# లొంగిపోయిన 19 మంది మావోయిస్టులు



- ఇద్దరు మావోయిస్టులకు రూ.8 లక్షల చెక్కులు అందజేత
- జనజీవన స్రవంతిలో కలవండి అండగా ఉంటాం : ఎస్‌పి

ప్రజాపక్షం/భద్రాచలం : ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన 19 మంది మావోయిస్టులు మూకుమ్మడిగా గురువారం ఎస్‌పి రోహిత్ రాజ్ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మోస్ట్ వాంటెడ్ హిడ్మ కమాండర్‌గా వ్యవహరించిన పిఎల్‌జిఏ ఆర్మీ మొదటి బెటాలియన్‌కు చెందిన ముగ్గురు మావోయిస్టులున్నారు. అదే విధంగా సౌత్‌బస్తర్ డివి సిఎం సరోటి మునీష్ అలియాస్ ఆకాష్ ఉన్నారు. ఇతనిపై 8 లక్షల రివార్డు ఉంది. మడివినంద, మడివి హండా ఉన్నారు. వీరిరువురిపై చెరో రూ.4 లక్షల రివార్డు ఉంది. వీరితో పాటు లొంగిపోయిన వారిలో పలువురు సెంట్రల్ కమిటీ మావోయిస్టులకు గార్డులుగా వ్యవహరించిన వారు ఉన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ఏఎస్‌పి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్‌పి రోహిత్ రాజ్ మాట్లాడుతూ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో పలు విధ్వంసకర సంఘటనల్లో భాగస్వామ్యం ఉన్న మావోయిస్టులు స్వచ్ఛందంగా లొంగిపోయినట్లు చెప్పారు. మావోయిస్టు పార్టీ కార్యకలాపాలపై విసిగిపోయిన వారు జనజీవన స్రవంతిలో కలిసేందుకు ముందుకు వచ్చారని చెప్పారు. ప్రభుత్వం చేపడుతున్న ఆపరేషన్ చేయూత కార్యక్రమానికి ఆకర్షితులై అజ్ఞాతాన్ని వీడుతున్నారని చెప్పారు. గత ఏడాది నుండి ఇప్పటి వరకు 78 మంది మావోయిస్టులు లొంగిపోయారని ఎస్‌పి తెలిపారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరుపున అందాల్సిన ప్రోత్సాహాన్ని అందిస్తామని, అంకా అడవుల్లో ఉన్న మావోయిస్టులు లొంగిపోయిన మంచి జీవనాన్ని కొనసాగించాలని, అలాంటి వారికి జిల్లా పోలీస్ యంత్రాంగం తప్పకుండా అండగా ఉంటుందని చెప్పారు. ఇదిలా ఉండగా గతంలో లొంగిపోయిన మావోయిస్టు అసిస్టెంట్ కమాండర్ వెట్టి దేవ, మండకం గంగిలకు చెరో రూ.4 లక్షల క్యాష్ రివార్డును చెక్కుల రూపంలో ఎస్‌పి అందజేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఓఎస్‌డి పారితోష్ పంకజ్, ఏఎస్‌పి విక్రాంత్ కుమార్, సింగ్, సిఆర్‌పిఎఫ్ 141 బెటాలియన్ అదనపు కమాండెంట్ ప్రీతా, 81 బెటాలియన్ డిప్యూటి కమాండర్ రాజేష్ దోగ్రా,మణుగూరు డిఎస్‌పి రవీంధర్ రెడ్డి, దుమ్ముగూడెం, చర్ల,అశ్వాపురం సిఐలు అశోక్, రాజువర్మ, అశోక్ రెడ్డి తదితరులున్నారు.

# ముదురుతున్న ఓట్ల అభ్యంతరాల వివాదం..!

హైకోర్టును ఆశ్రయించిన 81 మంది బాధితులు



ప్రజాపక్షం/నేలకొండపల్లి : స్థానికంగా ఉండటం లేదనే...కారణంతో ఇరువర్గాలు పోటీలు పడి ఓట్ల ను తొలిగించాలని ఇరువర్గాలు పరస్పర ఫిర్యాదులు చేసుకున్నారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలంలోని ముజ్జుగూడెం, తిరుమలాపురం తండాలో స్థానికంగా ఉండని వారి ఓట్ల ను తొలిగించాలని ఇరువర్గాల వారు ఫిర్యాదులు చేశారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ జె.మాణిక్యరావు గత మూడు రోజులుగా విచారణ చేస్తున్నారు. ముజ్జుగూడెం కు చెందిన ఓటర్ల విషయంలో ఇరువర్గాల వారు బలప్రదర్శన నిర్వహించారు. ఆరుపులు, కేకల నడుమ విచారణ సాగింది. గురువారం ముజ్జుగూడెం కు చెందిన అభ్యంతరాలపై తహశీల్దార్ విచారణ చేపట్టారు. ఇది ఇలా ఉండగా..గ్రామానికి చెందిన 81 మంది తమ ఓటు హక్కు ను తొలిగించేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని, హైకోర్టు ను ఆశ్రయించారు. ఈ మేరకు స్థానిక తహశీల్దార్ కు నోటీసులు అందాయి. పూర్తి వివరాలను అందించాలని హైకోర్టు తహశీల్దార్ ను ఆదేశించారు. గ్రామంలో ఓట్ల అభ్యంతరాల విషయం లో ఇరువర్గాల మధ్య ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. విచారణ ఇంకా కొనసాగుతుంది. ఇది ఇలా ఉండగా తిరుమలాపురం కు చెందిన ఓట్ల అభ్యంతరాల విచారణ జరుగుతుండగా ఇరువర్గాల వారు రాజీపడి చేసిన దరఖాస్తులను ఉపసంహరించుకున్నారు. దీంతో గ్రామంలో ఓట్లు అభ్యంతరాల వివాదం ముగిసింది. ప్రస్తుతం ముజ్జుగూడెం లో ఓట్లు అభ్యంతరాల వివాదం తారా స్థాయికి చేరింది.

# ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

- డయాలిసిస్ సెంటర్ ప్రారంభించిన కలెక్టర్

ప్రజాపక్షం/చర్ల : ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తూ ప్రభుత్వాస్పత్రులపై నమ్మకాన్ని కలిగించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. గురువారం స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో డయాలిసిస్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు. ఇందులో భాగంగా రక్తపరీక్ష కేంద్రం, మందులు అందించే గది, ఇన్‌పేషంటర్ వార్డు, గర్భిణీల వార్డు, స్టోర్ రూంలను పరిశీలించారు. రోగులతో స్వయంగా మాట్లాడిన ఆయన అందుతున్న వైద్య సదుపాయాలని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది 24 గం.పాటు అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలన్నారు. త్రిఫేస్ విద్యుత్ సరఫరా పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తలసేమియా, సికిల్‌సెల్ ఎనిమియా వ్యాధిగ్రస్తులు ఉన్నారని, రక్తమార్పిడి కోసం భద్రాచలం వెళ్లాలంటే ఇబ్బందిగా ఉన్నందున ఇక్కడే రక్తనిధిని



ఏర్పాటు చేయాలని స్థానికులు కలెక్టర్‌ను కోరారు. దీంతో స్పందించిన ఆయన ప్రతిపాదనలు పంపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ రవిబాబు, ఆస్పత్రి సూపరింటెండెంట్ సాయి వర్ధన్, డాక్టర్లు కాంత్, జగన్, డయాలిసిస్ ఆపరేషన్ మేనేజర్ భాస్కర్, విద్యుత్ అధికారులు,స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# కందాళ విస్తృత పర్యటన



ప్రజాపక్షం/నేలకొండపల్లి : పాలేరు మాజీ శాసనసభ్యులు కందాళ ఉపేందర్ రెడ్డి గురువారం విస్తృత పర్యటన చేశారు. మండలం లో ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. అదే విధంగా నూతన వధువరులను ఆశ్వీరదించారు. కార్యకర్తల యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వున్నం బ్రహ్మయ్య, నేలకొండపల్లి సొసైటీ చైర్మన్ కోటి సైదారెడ్డి, సీడీసీ మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కమదన ప్రవీణ్, అనగాని నరసింహారావు, కొండ కనకప్రసాద్, యాతాకుల భాస్కర్, మస్తాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలకు పరామర్శ



ప్రజాపక్షం/నేలకొండపల్లి : రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండలం విస్తృత పర్యటన. తొలుత నేలకొండపల్లి మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బెస్ట్ టీ షాపు ను ప్రారంభించారు. అనంతరం ఇటీవలే మండలం కేంద్రంలోని పాలడుగు పూర్ణచంద్రరావు, భైరవునిపల్లి కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు గోళ్ల శ్రీనివాస్ భార్య మరణించారు. వారి కుటుంబాలను పరామర్శించారు. చెన్నారంలో సొసైటి మాజీ చైర్మన్ చింతానిప్పు సైదులు కుమారుడి వివాహం ఇటీవలే కాగా నూతన వధువరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలికూర నాగరాజు, నెల్లూరి భద్రయ్య, వజ్య రమ్యా, బొడ్డు బొందయ్య, గూడవల్లి రామబ్రహ్మం, చెరువు స్వర్ణ, జెర్రిపోతుల అంజనీ, బోయిన వేణు, కుక్కల హనుమంతరావు, కడియాల నరేష్, సూరేపల్లి రామారావు, మరికంటి రమేష్ ఉమారాణి, గండు సైదులు, పెద్దపాక సైదులు, డిల్లా ఉపేందర్,ఇస్లావత్ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలను మభ్యపెట్టిన కాంగ్రెస్

- పువ్వాడతో కేసీఆర్



ప్రజాపక్షం/ఖమ్మం : కాంగ్రెస్ పార్టీ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిందని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆరోపించారు. గురువారం మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కేసిఆర్‌ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను నీరుగార్చి కాంగ్రెస్ నేతలు ఎంజాయ్ చేస్తున్నారని ఆరోపించారు. మోసం చేసిన ప్రభుత్వంపై పోరాడేందుకు ప్రజలను సిద్ధం చేయాలని కోరారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఖమ్మం నియోజక వర్గ నాయకులకు, కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని పార్టీ అప్పగించిన ప్రతి పనిని తూచ తప్పకుండా చేస్తానని తెలిపారు.

# పాల్వంచలో మంత్రి పొంగులేటి పర్యటన



ప్రజాపక్షం/పాల్వంచ : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్వంచ పట్టణంలో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండల పరిధిలోని పెద్దమ్మతల్లి ఆలయాన్ని, శివాలయాన్ని సందర్శించి, ప్రత్యేక పూజలు జరిపారు. అదేవిధంగా పెద్దమ్మగుడి వద్ద స్థానిక ఫంక్షన్ హాల్లో జరిగిన బత్తుల అంజి సోదరుని కుమారుని వివాహానికి హాజరయ్యారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. నిండు నూరేళ్ళ చల్లగా ఉండాలని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం ఇటీవల వివాహం జరిగిన నవీన్ దంపతులను కేశవాపురంలోని వారి ఇంటి వద్ద ఆశీర్వదించి పట్టు వస్త్రాలను కానుకగా అందచేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి ఎన్నికైన చీకటి కార్తిక్ గాంధీ భవన్‌లో శుక్రవారం ప్రమాణ స్వీకారం చేసేందుకు వెళ్తూ మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయన టీం ఆధ్వర్యంలో మంత్రిని గజమాలతో ఘనంగా సత్కరించారు. డీసీసీబీ డైరెక్టర్ తాళ్లూరు బ్రహ్మయ్య జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో మంత్రి వెంట తెల్లం వెంకట్రావ్, జారే ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బొందయ్యకు నివాళులర్పించిన క్లైమెంట్



ప్రజాపక్షం/నేలకొండపల్లి : ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం చెన్నారం గ్రామానికి చెందిన చెందిన బట్టిపోతుల బొందయ్యకు. గురువారం ఖమ్మం కార్పొరేషన్ కార్పొరేటర్ బి.జి క్లైమెంట్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బొందయ్య మరణించటం తన కుటుంబానికి తీరని లోటని భవిష్యత్తు లో యూనిటీ ఆఫ్ మాల అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్, జిల్లా కార్యదర్శి అవుట మధు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గులగట్టు ఎల్లయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చిలక బత్తిని కనకయ్య, ఖమ్మం 59వ డివిజన్ కాంగ్రెస్ యువజన నాయకుడు బట్టపోతుల సతీష్,అవుట వెంకటేశ్వర్లు, దాసరి రాంచంద్రయ్య, కల్లేపల్లి జనార్ధన్, కందుల రమణ,బట్టపోతుల వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీల వితరణ




ప్రజాపక్షం/తిరుమలాయపాలెం : చిన్నపిల్లలపై తనకున్న ప్రేమను చాటుకున్న ఎన్ఆర్ఐ ఏలూరి రాహుల్ తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రానికి సుమారు 10,000 రూపాయల వ్యయంతో విద్యుత్ మీటర్ కనెక్షన్ ఫ్యాన్ కుర్చీలు అందించారని అంగన్వాడీ టీచర్ గీత తెలిపారు. ఏలూరి శ్రీనివాసరావు తిరుమలాయపాలెంలో తన బంధువులు ఉండగా శ్రీనివాసరావు తనయుడు రాహుల్ ఆస్ట్రేలియాలో స్థిరపడ్డాడు. అంగన్వాడి టీచర్ గీత అంగన్వాడి కేంద్రంలో పలు సమస్యలను రాహుల్ కి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి అంగన్వాడికి సుమారు పదివేల రూపాయలు వ్యయంతో విద్యుత్ మీటర్ కనెక్షన్ కుర్చీలు ఫ్యానుకు అందించారు. ఈ సందర్భంగా ఆమె ఏలూరి రాహుల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి సమక్షంలో పలువురి కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాపక్షం/నేలకొండపల్లి : మండలం లోని రాజేశ్వరపురం గ్రామంలో పలు పార్టీల కు చెందిన పలు కుటుంబాలు గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో సొసైటి చైర్మన్ తన్నీరు కృష్ణమూర్తి, దండా సత్యనారాయణ, చిట్యాల రమేష్ ఆధ్వర్యంలో పలువురు పార్టీ లో చేరారు. వీరికి కండువా కప్పి సాదరంగా మంత్రి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, నెల్లూరి భద్రయ్య, కుక్కల హనుమంతరావు మేకల వేంకటేశ్వర్లు కొమ్మినేని విజయ్ బాబు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# వృక్షార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

ప్రజాపక్షం/భద్రాచలం : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం ఫిబ్రవరి 17న తలపెట్టిన వృక్షార్చన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎంఎల్‌ఏ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణం అందుకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం రేగా మాట్లాడుతూ హరిత సేన ఆధ్వర్యంలో ప్రతీ ఒక్కరూ మూడు మొక్కలు నాటాలన్నారు. రాష్ట్రంలో అనేక పథకాలు ప్రవేశపెట్టి ప్రతీ ఒక్కరిని అక్కున చేర్చుకున్న నాయకుని జన్మదినం వైభవంగా జరిపేందుకు అంతా కదలాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకోజ్ సునీల్‌కుమార్, రేపాక పూర్ణ చంద్రరావు, కీసర యువరాజ్, గంజి ఏడుకొండలు, అయినాల రామకృష్ణ, ఇమంది నాగేశ్వరరావు, రోహిత్ , పాషా, లంకపల్లి విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.